# గీతం 'వర్సిటీ ఫార్మశీ విద్యార్ధినికి జపాన్ స్కాలర్‌షిప్

గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ద్వారా బిఫార్మశీ కోర్సును అభ్యసించిన ఆఖరి సంవత్సరం విద్యార్ధిని జి.డి.సుస్మిత జపాన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక టోయామా ఇండియా ఎక్స్ఛేంజ్ స్టూడెంట్ పర్‌ఫెక్ట్యువల్ స్కాలర్‌షిప్ - 2016కు ఎంపికయ్యారు. జపాన్ ప్రధాని 2015 సంవత్సరంలో భారత్ సందర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి చేసుకున్న ఒప్పందంలో ఈ స్కాలర్‌షిప్ రాష్ట్ర విద్యార్ధులకు అందించడం ఒకటి కావడం విశేషం. కాగా ఇటీవల విశాఖలో పర్యటించిన జపాన్ బృందం గీతం విశ్వవిద్యాలయంలోని ఫార్మశీ విద్యార్ధులతో జరిపిన ముఖాముఖి, వివిధ ఎంపిక పరీక్షల అనంతరం బిఫార్మశీ విద్యార్ధిని సుస్మితను స్కాలర్‌షిప్ కోసం ఎంపిక చేశారు. ఈ స్కాలర్‌షిప్‌తో జపాన్ టయామా విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ కోర్సు పూర్తి చేసిన అనంతరం అక్కడి ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ డైటో ఫార్మాస్యూటికల్ కంపెనీలో పరిశోధన మరియు అభివృద్ధి విభాగంలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తారు. నెలకు రెండు లక్షల 15వేల యొన్‌లను వేతనంగా అందిస్తారు. కాగా ప్రతిష్ఠాత్మక టయొమా-ఇండియా స్కాలర్‌షిప్‌కు ఎంపికయిన విద్యార్ధిని జి.డి సుస్మితను శుక్రవారం తేది:02-06-2017న జరిగిన కార్యక్రమంలో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు, ప్రొ-వైస్‌ఛాన్సలర్ కె.శివరామ కృష్ణ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్ధులకు ప్రయోజనం కలిగించే విధంగా స్కాలర్‌షిప్ కార్యక్రమానికి ఒప్పందం కుదుర్చుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

**తేది: 2-06-2017,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**